

మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో భారీ ర్యాలీ (వార్త 2లో)




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 27 | జూన్ | 2023 | పేజీలు : 11


# కాంగ్రెస్‌కు జై...







- రాహుల్‌గాంధీని కలిసిన పొంగులేటి
- కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటన
- జూలై 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న రాహుల్‌గాంధీ



**ఖమ్మం, జూన్ 26(మనం బ్యూరో) :** మాజీ ఎంపీ పొంగులేటి కాంగ్రెస్‌కు జై కొట్టారు. ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం రాహుల్‌గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. జూలై 2న ఖమ్మంలో భారీ బహిరంగ 2లో..

# గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు

## 77 పరీక్షా కేంద్రాలు - 144 సెక్షన్ అమలు
## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 26(మనం ప్రతినిధి) :** జులై 1న నిర్వహించు గ్రూప్ ఫోర్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్ ఫోర్ పరీక్ష నిర్భహణపై రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకు 77 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఉదయం 8 గంటల నుండి 9:45 లోగా, మద్యాహ్నం నిర్వహించనున్న పేపర్ 2కు 2లో..


ఈవిఎంల గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ విపి గౌతమ్ (వార్త 2లో)

# గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదుల స్వీకరణ

## పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 26(మనం ప్రతినిధి) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల వినతులు స్వీకరించాలి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులననుసరించి పర్యవేక్షణ చేయాలని డిఆర్ఓ అశోక్ చక్రవర్తికి సూచించారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు కొన్ని :-

భద్రాచలం మండలం, భద్రాచలం గ్రామానికి చెందిన తోకల వెంకటేశ్వర్లు వయస్సు 60 సంవత్సరాలు తను ప్రైవేటు డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానని 2021 వ సంవత్సరంలో కరోనా రావడం జరిగిందని, ఎడమ కాలుకు బ్లాక్ ఫంగస్ సోకిందని వైద్యులు చెప్పడం వలన తన ఎడమ కాలు తొలగించడం జరిగిందని తనకు భార్య ఆరోగ్యం బాగోలేని కుమారుడు ఉన్నాడని వాళ్ళ యొక్క పోషణ బాధ్యత తన మీద ఉన్నదని తన యొక్క ఆర్థిక పరిస్థితి బాగోలేనందువలన తనకు దళిత బంధు పథకం కింద ఏదైనా లబ్ధి చేకూర్చినట్లైతే తన కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి దరఖాస్తును కలెక్టర్ తగు చర్యల నిమిత్తం ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు కు ఎండార్స్ చేయడం జరిగింది.₹జూలూరుపాడు మండలం షేక్ రహీమున్నీ దమ్మపేట సెంటర్లో గల ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలలో జూన్ 2022 నుండి ఏప్రిల్ 2023 స్వీపర్ గా పనిచేస్తున్నానని.తన యొక్క భర్త ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తన యొక్క కుటుంబ పోషణకు తన మీద ఆధారపడి ఉందని అందుకుగాను ఈ సంవత్సరం కూడా అదే పాఠశాలలో స్వీపర్ గా కొనసాగించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి దరఖాస్తులను



పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం దరఖాస్తును డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కు ఎండార్స్ చేయడం జరిగింది. కొత్తగూడెం మండలం, కొత్తగూడెం 14 వ వార్డు చెందిన పటాన్ రుబీనా బేగం నేను వితంతువునని నాకు ఇద్దరు కుమార్తెలు,నేను కిరాయి ఇంట్లో ఉంటున్నానని నా యొక్క ఆర్థిక పరిస్థితి బాగోలేనందువలన నాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్ఓ కు ఎండార్స్ చేశారు.₹టేకులపల్లి మండలం భీమ్ సింగ్ తండా కు చెందిన ధరావత్ రామి గత 20 సంవత్సరములుగా కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నామని ఒక గుంట స్థలం ఉన్నదని దానిలో ఇంటి నిర్మాణం చేసుకొనుటకు గాను గృహ లక్ష్మి పథకం కింద నిధులు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసినారు. ఇట్టి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్య నిమిత్తం డిఆర్ఓ కు ఎండార్స్ చేసినారు₹సుజాతనగర్ మండలం గరీబ్ పేటకు చెందిన షేక్ బోలె పాషా తమకు సర్వేనెంబర్ (35ఔ65/ఆ64) 6.35 కుంటలు భూమి ఉందని మా తండ్రిగారైన షేక్ హుస్సేన్ పట్టాదారులుగా ఉన్నారని ఆయన మరణించారని అట్టి భూమి పాసుపుస్తకం తన పేరు మీద మార్చవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు

# కాంగ్రెస్‌కే జై

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించి అక్కడ పార్టీలో చేరతామని తెలిపారు.

సోమవారం మధ్యాహ్నం పొంగులేటి తన అనుచరులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పెద్దల సమక్షంలో రాహుల్‌గాంధీని కలిశారు. సుమారు మూడు గంటల పాటు ఈ భేటి జరిగింది. రాష్ట్రంలోని పరిస్థితులుపై టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీకి వివరించి పొంగులేటిని పరిచయం చేశారు. సుదీర్ఘ చర్చల అనంతరం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పొంగులేటి ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల నిర్ణయం మేరకు తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. సిఎం కేసీఆర్‌ను ఇంటికి పంపాలంటే వ్యతిరేక ఓటు చీలిపోకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. జూలై 2న సభ ద్వారా జిల్లాలో తమ సత్తా ఏంటో చూపిస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులందరితో కలిసి పని చేస్తామన్నారు.

**ప్రియాంకను కలిసిన పొంగులేటి**

రాహుల్‌గాంధీతో భేటి అనంతరం ప్రియాంకగాంధీని పొంగులేటి, జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకగా కలిశారు. తమ చేరికల గురించి వివరించారు. మహబూబ్‌నగర్ సభకు హాజరు కావాలంటూ జూపల్లి ప్రియాంకగాంధీని ఆహ్వానించినట్లు తెలిపారు.

# గ్రూప్-4 పరీక్షకు...

**(మొదటి పేజీ తరువాయి)**

2:15 లోగా పరీక్షా కేంద్రంలోకి చేరుకోవాలని చెప్పారు. ఉదయం 9:45, అలాగే మధ్యాహ్నం 2:15 తరువాత గేట్లను మూసివేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆ తరువాత నిమిషం ఆలస్యం ఆలస్యం అయినా అనుమతి లేదని చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకుని రావాలి అని ఆయన చెప్పారు. అదేవిధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత మీ యొక్క నామినల్ రోస్ లో ఎడమ చేతి వేలిముద్ర తప్పకుండా వెయ్యాలి అని ఆయన తెలిపారు.గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నుర్వహించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధించనున్నట్లు చెప్పారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసేయాలని చెప్పారు. పరీక్ష నిర్వహణకు లైజన్, స్క్వాడ్, రూట్ అధికారు లను నియమించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎంల గోడౌన్ పరిశీలన

**ఖమ్మం, జూన్ 26(మనం బ్యూరో) :** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలోని ఈవియం గోడౌన్ లో రానున్న ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఈవియం ఎఫ్.ఎల్.సి., ఈవియంలను భద్రపరచడాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా, రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న మొదటి స్థాయి ఈవీఎంల తనిఖీని, ఈవియంల గోడౌన్ లోకి ప్రవేశించడం మొదలు కొని ఈవీయం బ్యాలెట్ యూనిట్ (బియు), కంట్రోలింగ్ యూనిట్ (సి యు), వివిపాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియ, ఈవియంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన వాటిని వేరుగా భద్రపరచడం, భద్రత సిబ్బంది, బ్యారికేటింగ్ తదితరాలను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రతి ఇవిఎం ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏ దశలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈవీఎంల నోడల్ అధికారి తనిఖీ జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను పరిశీలనకై కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన నోడల్ అధికారి (డిప్యూటీ సిఇఓ) ఏ. వెంకటేశ్వరరావు సోమవారం జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలోని ఈవీఎంగోడౌన్ సందర్శించి, మొదటి స్థాయి ఈవీఎంల తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. చేపడుతున్న తనిఖీ ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఏసీపీ వై. వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## జిల్లా సంక్షేమ అధికారి జి. జ్యోతి

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఖమ్మం, జూన్ 26(ఖమ్మం బ్యూరో) :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ పట్ల ఆకర్షితులు కావద్దని జిల్లా సంక్షేమ అధికారిణి జి. జ్యోతి అన్నారు. సోమవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి, జిల్లా డ్రగ్స్ అధికారి ప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, గ్యాస్ట్రో వైద్యులు జంగాల సునీల్ కుమార్ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను గ్యాస్ట్రో వైద్యులు జంగాల అనిల్ కుమార్ వివరించారు. మాదక ద్రవ్యాల రవాణా, సేవనం పట్టుబడితే శిక్షణ గురించి పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ఇట్టి విషయమై సమాచారం పోలీస్ వారికి అందించాలని,



వారిని సన్మార్గంలో పెట్టేందుకు సహకరించాలని వారు కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను, బ్రోచర్లను వారు ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో ఎన్ సిసి జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు, అధికారులు, యువత పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

## నిరుపేదలందరికీ ఇంటి స్థలం, ఐదు లక్షలు ఇవ్వాలి మణుగూరు మున్సిపాలిటీ రద్దు చేయాలి




**మణుగూరు, జూన్ 26 (మనం న్యూస్) :** నిరుపేదలందరికీ ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ ,తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నాగరాజుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30న పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలన్నారు అర్హులైన పోడు సాగు దారులందరికి పట్టాలు అందకపోతే ప్రజా పోరు తప్పదన్నారు పట్టాల పంపిణీలో పక్షపాత ధోరణి ప్రదర్శిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదు అన్నారు. పోడు పట్టాలు ఇవ్వకముందే ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై అతి ఉత్సవం ప్రదర్శిస్తే ప్రజలు తిరగబడతారన్నారు. పోడు సాగుదారులందరికీ రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇవాళ అన్నారు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీ రద్దుచేసి గ్రామపంచాయతీలుగా విభజించి పేదలందరికీ వందరోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ బాబు, సత్రపల్లి సాంబశివరావు, ఉప్పతల నరసింహారావు, మాచర్ల లక్ష్మణరావు, తోట పద్మ ,వై నాగలక్ష్మి, గుండారపు రమేష్, ఆర్ శ్రీను, కోంద్రు గౌరీ, టేకుల సత్యవతి, పూణెం రాజగోపాల్, గుండి రమేష్ ,గుండి భీమయ్య, సున్నం మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్




**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్) :** విద్యారంగాన్ని ప్రభుత్వం నీరుగారుస్తోందని ఎస్ఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ ముందు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 15 రోజుల పైన గడుస్తా ఉన్న ఇప్పటివరకు కూడా అన్ని పాఠశాలలో కళాశాలలో పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించలేదన్నారు. విద్యార్థులకు రెండు జాతుల యూనిఫామ్ లను అందివ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి లెక్చరర్, టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తక్షణమే 19 మంది రెగ్యులర్ ఎంఈఓ లని నియమించాలన్నారు. బీసీ వసతి గృహాల్లో అడ్మిషన్ చేసుకునేందుకు ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చారని, తక్షణమే దాని రద్దు చేయాలని, కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులను కేటాయించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పర్వీన్ జిల్లా కమిటీ సభ్యులు సాయి, నవ్య ,సంగీత, నాయకులు వీరేందర్, రాగిణి, సరళ, సుమలత, షరీఫా ,సమీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక సంగీత కళాకారుడు

# మానసిక వైద్యుడుతో సమానం

## డాక్టర్ శీలం పాపారావు



**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్): :** స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంకాలం స్వర సుధ మ్యూజికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రంగుల కలవో సినీ సంగీత విభావరి వేదిక పై ప్రముఖ వైద్యులు , జాతీయ , అంతర్జాతీయ అవార్డు గ్రహీత , నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ వారి మనలను పొందిన సామాజిక సేవకులు డాక్టర్ శీలం పాపారావు దంపతులను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా డాక్టర్ పాపారావు మాట్లాడుతూ సినీ రంగా కళాకారులతో సన్మానం అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని సంగీతం అనేది ఒక మానసిక తెరపి అని వైద్యరంగంలో అంతుపట్టని, నయం చేయలేని జబ్బులను కూడా సంగీతం ద్వారా నయం చేయొచ్చని తెలిపారు. ఇది కొన్ని వేల సంవత్సరం లాంటి ప్రాచీన వైద్యంగా గుర్తించవచ్చు అని పేర్కొన్నారు . ప్రతి సంగీత కళాకారుడు ఒక వైద్యుడు తో సమానమే అని కొనియాడారు . వైద్యులు నాలుగు గోడల మధ్య వైద్యం అందిస్తారు కానీ సంగీత కళాకారుడు అలా కాదు బహిరంగంగా కొన్ని వేల మంది ముందు తమ ఆటపాటలతో , సంగీతంతో వచ్చిన ప్రేక్షకులకు మానసిక ఉత్తేజాన్ని పెంచుతూ వారి మనుషులను ఆహ్లాదకరంగా పరుస్తూ వారిలో మనోధర్యాన్ని పెంచుతారు అన్నారు. వారిని తక్కువ చేసి చూడకుండా ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించి చేతనైన సహాయం అందిస్తూ కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో స్వరసుధ ముఖ్య సలహాదారులు వనం కృష్ణవేణి , గౌరవ అధ్యక్షుడు పారుపల్లి సురేష్ , విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగులు , ప్రముఖ రంగస్థలం కళాకారులు పోదిల వెంకటేశ్వర్లు, నెల నెల వెన్నెల కుమార్ , రంగస్థలం ప్రముఖులు కొదమూరు లక్షణామూర్తి , వి. రేవతి , ప్రముఖ గాయని , హైద్రాబాద్ , ' పి. శివలీల ప్రముఖ గాయని , విజయవాడ , డి ప్రియాంక ఖమ్మం యస్. నాగస్వర్ణ గాయని ఖమ్మం , కే. మాధవరావు , వివి రెడ్డి గాయకులు ఖమ్మం , వి. శ్రీనివాసరావు , గాయకులు ఖమ్మం , యస్.వి. రమణ , గాయకులు ఖమ్మం , ఎ. గణపతి రాజు , గాయకులు ఖమ్మం , యం. ఇశ్రాయేలు , గాయకులు ఖమ్మం , పున్నయ్య గాయకులు ఖమ్మం , ఎండి జాఫర్ గాయకులు ఖమ్మం , కార్యక్రమ వ్యాఖ్యాత: 'కూవాచస్పతి' శ్రీ జి. రవిందర్ , ప్రముఖ కమెడియన్ మొగిలి గుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలకు ట్యాబుల పంపిణీ



**దమ్మపేట, జూన్ 26(మనం న్యూస్) :** మండల పరిధిలో గల వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మండల విద్యాశాఖ కార్యాలయం లో జిల్లా సెక్టోరియల్ అధికారి పర్యవేక్షణ లో ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులు జడ్పిటీసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్ ,వైస్ యంపిపి దారా మల్లికార్జున రావు ,దొడ్డాకుల రాజేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమం లో యంపిపి సోయం ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల లో ట్యాబ్ ల పపిణి మంచి కార్యక్రమం పాఠశాల ల నుండి రిపోర్ట్ లు త్వరగా అందుతాయి ఉపాధ్యాయులకు చాల వరకు పనిభారం తగ్గుతుందని పేర్కొన్నార.ు జిల్లా సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్ , ఉపాధ్యాయులకు ట్యాబ్ ల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ బి మోహన్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మి, అశ్వారావుపేట మండల విద్యాశాఖ అధికారి పి క్రిష్ణయ్య, నోడల్ ఆఫీసర్ జగపతి, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది,సిఆర్పిలు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు

## –56,06,274/రూ ఆదాయం



**ఎర్రుపాలెం, జూన్ 26 (మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు భక్తుల సమర్పించిన కానుకల హుండీలు సోమవారం కార్యనిర్వాహణాధికారి కె జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో లెక్కించగా 102 రోజుల కాలమునకు గాను 56,06,274/–రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ పరిశీలికలు ఆర్ సమత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ శ్రీరామచంద్రమూర్తి , ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కె విజయ కుమారి ,సిబ్బంది మరియు శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# యువతి యువకులు మాదకద్రవ్యాలను నిర్మూలించాలి : సిడిపిఓ నిర్మల జ్యోతి





**అన్నపురెడ్డిపల్లి , జూన్ 26(మనం న్యూస్):** మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. మిషన్ పరివర్తనలో భాగంగా సోమవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత ప్రదర్శన, ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి యుక్త వయస్సు వచ్చే సరికి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల పై అలవాటు కాకుండా నిర్మూలించాలన్నారు. ఈ మేరకు విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , ఐసిడిఎస్ సూకుర్వైజర్ గంగాజలం , జి అరుణ, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూలై 15 వరకు అపరాల పంటలు సాగు చేయవచ్చు

### వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రుక్మిణి దేవి

**మధిర, జూన్ 26(మనం న్యూస్):** అపరాల పంటలను జూలై 15వ తేదీ వరకు విత్తుకోవచ్చునని మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె రుక్మిణి దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం 20 రోజులు ఆలస్యంగా వర్షాలు కురవడం వలన జులై 15 వరకు అపరాల విత్తనాలను విత్తినప్పటికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు. కంది పంటను మొక్కల సాంద్రత పెంచి ఆగస్టు 15 వరకు విత్తుకోవచ్చు అన్నారు. కంది పంటను పత్తి, మొక్కజొన్న పంటలలో అంతర పంటగా 1:4 లేద 1:6 సాగు చేయవచ్చునన్నారు. అదేవిధంగా పెసర మినుము పంటలలో 1:2 నిష్పత్తిలో, పత్తిలో 1:7 నిష్పత్తిలో నాటాలన్నారు. మిర్చి పంట సాగుకు ముందు పెసర వేసి కలియదున్నితే పంట మార్పిడి జరిగి భూసారం పెరగడంతో పాటు చీడపీడలు తక్కువగా ఆశించే అవకాశం ఉంటుందన్నారు. డబ్ల్యూ జి ఎల్ 962 స్వల్పకాల వరి పంట విత్తనాలు పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకటన చేసిన వారిలో ఎంటమాలజీ శాస్త్రవేత్త కొత్తపల్లి నాగస్వాతి ఉన్నారు.

## తహశీల్దార్‌కు విశ్రాంతి ఉపాధ్యాయులు వినతి



**చర్ల, జూన్ 26 (మనం న్యూస్) :** చర్ల మండలంలో వున్నా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యుల సమస్యల పై చర్ల మండల తహసీల్దార్ భరణి బాబు కి సోమవారం వినతిపత్రం అందజేశారు. పెన్షనర్లు వివిధ అనారోగ్యం కారణాలతో భాధపడుతూ ఆసుపత్రుల వెంట తిరిగి లక్ష రూపాయలు బిల్లులు చెల్లిస్తున్నామని, ప్రతి నెల 1వ పిఆర్సీ సిఫార్సులకు అనుగుణంగా పెన్షనర్ల మూలవేతనం నుండి 1 శాతం మినహాయించి పూర్తి స్థాయిలో ఇ ఎహ్ ఎస్ అమలు చేయాలని, పెన్షనర్ల నుండి కమ్యుటేషన్ ద్వారా పొందిన మొత్తమును 15 సంవత్సరాల వరకు మినహాయించబడుచున్నది అట్టి రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న రెండు డి ఆర్ లు చెల్లించాలని, ప్రతి నెలా 1న పెన్షన్లు వచ్చేలా చేయాలని 10 సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి జె బాలరాజు ఉపాధ్యక్షులు బీవీఎస్ఎల్ నరసింహారావు జిల్లా కౌన్సిలర్ దొడ్డి తాతారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి యం వెంకటరమణ అనేక మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అభివృద్ధి పనుల కరపత్రం పంపిణీ



**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్) :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ లో గత మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు, బాక్స్ డ్రైనీజీలు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లు, పేదలకు పింఛన్లు, తదితర వివరాలతో కూడిన కరపత్రం బుక్ ను డివిజన్ కార్పొరేటర్ ఛామకూరి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో, డివిజన్ ప్రజల మద్దతుతో చేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు, డివిజన్ పెద్దలు జానకి రామయ్య, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్ఐ



**తల్లాడ, జూన్ 26,( మనం న్యూస్):** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తల్లాడ ఎస్ఐ పి. సురేష్ సూచించారు. ఇంటర్నేషనల్ డ్రగ్ డే సందర్భంగా తల్లాడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. యువత మేలుకో.. డ్రగ్స్ మానుకో, కావొద్దు యువత.. మత్తుకు బానిసా అంటూ నినాదాలు చేస్తూ తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువకులు గుట్కా, పాన్ పరాక్, గంజాయి, చెడు ఆడవాళ్లకు దూరంగా ఉండాలన్నారు. యువకులు మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థితిలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అమెరికన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో 'హార్వెస్ట్' ఆల్ ఇండియా ఫస్ట్



**ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 26(మనం న్యూస్) :** అమెరికన్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో మ్యాథ్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించే పర్పుల్ కమిట్ మ్యాథ్స్ మీట్ ఒలంపియాడ్ పరీక్షలో తమ విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి యేటా అమెరికన్ గవర్నమెంట్ వారు వివిధ దేశాలలో గణిత శాస్త్రంలో ఉత్తమ ప్రతిభను వెలికితీసేందుకు ఆయా దేశాల 8 నుండి 12వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధిత పరీక్ష నిర్వహిస్తారని తెలిపింది. ఈ యేడాది ఏప్రిల్ నెలలో నిర్వహించిన మిడిల్ స్కూల్ గణిత ఒలంపియాడ్లో తమ విద్యార్థినీ, విద్యార్తులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించడం అభినందనీయవని తెలిపారు. వేలసంఖ్యలో వివిధ రాష్ట్రాలనుండి పాల్గొన్న గణిత ఒలంపియాడ్లో తమ విద్యార్థులు అగ్రశ్రేణిలో నిలవడం అభినందనీయమని పేర్కొంది. టీమ్ పాల్గొన్న ప్రతీ విద్యార్థినీ, విద్యార్థికి సర్టిఫికెట్, మెమొంటో అందజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మణుగూరును జిల్లా కేంద్రం చేయాలి

### తార ప్రసాద్ ఆద్వర్యంలో తహశీల్దారు కి వినతి



**మణుగూరు, జూన్ 26 (మనం న్యూస్) :** బి టి పి ఎస్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, పేపర్ బోర్డ్ పరిశ్రమలు వదిలే కాలుష్య గాలిని పీల్చడం ద్వారా రోగాల బారిన పడుతున్నా నియోజక వర్గ ప్రజలకు మణుగూరు ను జిల్లా కేంద్రంగా ప్రకటించి రుణం తీర్చు కోవాలని తారప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. మణుగూరు మండలం కంటే జనాభా పరంగా,వనరుల పరంగా, నైసర్గిక స్వరూప పరంగా ఎటువంటి అర్హతలు లేని మండలాలు ,కేవలం రాజకీయ లాభియింగ్ చేసి,సరైన సమయంలో సరైన విధంగా స్పందించి సాధించుకున్న జిల్లాలు ములుగు జిల్లా,గద్వాల్ జిల్లా లు మనకు ప్రత్యక్ష ఉదాహరణలని తెలిపారు. మణుగూరు మండలానికి 100 శాతం అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. రాజకీయ నాయకుల వ్యక్తిగత లాభాలు తప్ప నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదని, గౌరవ మణుగూరు,పినపాక నియోజక వర్గ ప్రజలు గమనించాలి కోరారు. మణుగూరు జిల్లా కేంద్రం అయి ఉంటే మణుగూరు కు మెడికల్ కాలేజీ వచ్చేదని, ప్రజలకు అందుబాటులో మెరుగైన ఉచిత వైద్యం లభించేదని తెలిపారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా చేయబోయే ఈ పోరాటానికి తన ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమేనని తారప్రసాద్ అని తెలియజేశారు.



## నిర్దిష్ట సమయంలో లక్ష్యాలు చేరుకోవాలి

### 58, 59 జిఓ అమలుపై

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

**ఖమ్మం, జూన్ 26(మనం బ్యూరో) :** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరా బాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి 58, 59 ప్రభుత్వ జి.ఓ. ల అమలుకు క్రమబద్ధీకరణ, పట్టాల పంపిణీ పురోగతిని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జీఓ 58 క్రింద పట్టాల పంపిణీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు. జీఓ 59 కింద డిమాండ్ రుసుము వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నాలుగు వారాల్లో ఆమోదించిన దరఖాస్తుల డిమాండ్ మొత్తం వసూలు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో జీవో 59 క్రింద 2559 దరఖాస్తుల ఆమోదం చేసి, రూ. 67 కోట్ల డిమాండ్ ఇవ్వనైనదని తెలిపారు. దరఖాస్తుదారులను నేరుగా కలుసుకొని డిమాండ్ చెల్లింపుకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నెల లోపల డిమాండ్ మొత్తం వసూలుకు కార్యాచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్లు శ్రీనివాసరావు, శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండీ జాఫర్ కు నివాళులర్పించిన సీపీఎం నాయకులు

**తల్లాడ, జూన్ 26,( మనం న్యూస్):** సీనియర్ పాత్రికేయులు ఎండీ బహదూర్ తండ్రి, తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ఎండీ జాఫర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు తాతా భాస్కర్ రావు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పొట్టేటి జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, అమర్లపూడి భవాని తదితరులు ఉన్నారు.

# గ్రీవెన్స్‌డేలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

## అధికారులకు కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశం



**ఖమ్మం, జూన్ 26(మనం బ్యూరో) :** గ్రీవెన్స్ డే లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారుల నుండి స్వీకరించి తగు చర్య నిమిత్తం ఆయా శాఖల జిల్లా అధికారులకు ఎండార్సు చేసి పరిష్కారానికి తగు చర్యలకై సూచించారు. ఏన్కూరు మండలం అన్నారుగూడెం గ్రామంకు చెందిన మట్టా వెంకటేశ్వర్లు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శాఖకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన బి. రమణ భర్త చనిపోయి మూడు సంవత్సరాలు అయినా వితంతు పెన్షన్ మంజూరు కాలేదని, సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెంకు చెందిన షేక్ జిలాని కు గుండె ఆపరేషన్ అయినదని ఇద్దరు కుమార్తెలు ఉన్నారని ఆసరా ఇప్పించగలరని కోరిన దరఖాస్తును సంబంధిత డి.ఆర్.డి.ఓకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఖమ్మం అర్బన్ మండలం పాండురంగాపురంకు చెందిన యలమందల ధనలక్ష్మి డబుల్ బెడ్రూమ్ కొరకు చేసిన దరఖాస్తును ఖమ్మం అర్బన్ తహశీల్దారుకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. తిరుమలాయపాలెం మండలం తిరుమలాయపాలెంకు చెందిన దిరిశాల జ్యోతి తనకు ఇల్లు లేదని కిరాయి ఇంట్లో వుంటున్నానని డబుల్ బెడ్రూమ్ ఇప్పించగలరని కోరిన దరఖాస్తును తహశీల్దార్ తిరుమలాయపాలెంకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన కొమ్ము భద్రయ్య మొక్కజొన్న పంట నష్టం పరిహారం ఇంకా రాలేదని చేసిన దరఖాస్తును జె.డి.ఏ తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంకు చెందిన నెల్లూరి జానకి రామయ్య మొక్కజొన్న పంట నష్టం 5 ఎకరాలకు రాలేదని చేసిన దరఖాస్తును సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి తగు చర్యల నిమిత్తం ఆదేశించమైనది. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ మీర్జా రోషన్ బేగ్ అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయగలరని కోరిన దరఖాస్తును సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంకు చెందిన ఏర్పుల వెంకమ్మ పొలంకు ఉన్న దారిని చెక్కి చెరిపినారని కోరిన దరఖాస్తును జిల్లా నీటిపారుదల శాఖకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన పి. నర్సింహరావు భూమిని అక్రమించినారని తహశీల్దారుకు దరఖాస్తు చేసిన పట్టించుకోవడం లేదని పెట్టిన దరఖాస్తును సంబంధిత తహశీల్దారుకు తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రామస్వామికు చెందిన సర్వే నెం. 174/1లో ఉన్న భూమి మట్టి తవ్వుతుంటే గ్రామ పంచాయితీ కార్యదర్శి నిలుపుదల చేశారని సమర్పించిన దరఖాస్తును డిప్యూటీ తహశీల్దారు ల్యాండ్ ఎక్విజేషన్ వారికి తగు చర్యల నిమిత్తం ఆదేశించనైనది. ఏన్కూరు మండలం నూకాలంపాడుకు చెందిన పోతురాజు శ్రీరాములు తన కుమారుడు చనిపోయినందులకు అప్పటి గురుకుల పాఠశాల బోనకల్ నందు అవుట్సోర్సింగ్ పద్ధతిన రికార్డు అసిస్టెంట్ ఇచ్చినారు. వి.ఆర్. ఏల పద్ధతిన రెగ్యులర్ గా రికార్డు అసిస్టెంట్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును సంబంధిత ఆర్.సి.ఓ. గురుకులంకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరిష సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'ఏలూరి'వి ఉత్తమ సేవలు : కలెక్టర్



**ఖమ్మం, జూన్ 26:** ఎస్సి కార్పొరేషన్ ఇడిగా ఏలూరి శ్రీనివాసరావు విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఇడి, ఎస్సి కార్పొరేషన్ నుండి మాతృ శాఖ కు పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేయగా, సోమవారం కలెక్టర్ ఇడి, ఎస్సి కార్పొరేషన్ విధుల నుండి ఏలూరి శ్రీనివాసరావు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సంవత్సర కాలం ఏలూరి శ్రీనివాసరావు ఉత్తమ సేవలు అందించారని, జిల్లాలో దళితబంధు పథక విజయవంతంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. దళితబంధు పథక అమలుతోపాటు, జీవో 58, 59 పరిశీలన, గొర్రెల యూనిట్ల సేకరణ విధులు సమర్ధవంతంగా నిర్వహించారని, మాతృ శాఖలో ఇంతే బాధ్యత, నిబద్ధత, ఉత్సాహంతో పనిచేయాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలూరి శ్రీనివాసరావు ని శాలువతో సత్కరించి, బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎస్ఐ



**కరకగూడెం, జూన్ 26 (మనం న్యూస్):** యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తు పాన్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రాజా రామ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని నీలాద్రి పేట గ్రామంలో యువకులను కలిసి వారితో ముచ్చటించారు. గుత్తకోయ్య గ్రామాన్ని పరిశీలించి వారి పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువకులు చెడు వేసినాలకు మొత్తం ధాన్యాలకు గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని వాటికి బానిస అవడం వలన విద్యార్థుల జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. యువకులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటికి అనుగుణంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఉన్న సమయాన్ని వృధా చేయకుండా మోసపూరిత వ్యక్తుల చేతుల పడకుండా, ఆన్లైన్ మోసాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# భారీ యంత్రాలతో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా



**బూర్గంపహాడ్, జూన్ 26 (మనం న్యూస్) :** బూర్గంపాడు మండల కేంద్రము లో గల కిన్నెరసాని నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. ఈ ఇసుక ను ట్రాక్టర్లా ద్వారా చాటు మాటు స్థలాల్లో నిల్వ చేసి లారీల ద్వారా బయటకు పంపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు ఈ అక్రమ ఇసుక రవాణాకి అడ్డుకట్ట వేయాలని మండలం లోని ప్రజలు అందరూ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# పెన్షనర్ల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన

## జేఏసీ కో ఆర్డినేటర్ పురుషోత్తం

**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్) :** పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని లేదంటే ఆందోళన చేపడతామని పెన్షనర్ల జేఏసి కో ఆర్డినేటర్ టి. పురుషోత్తం హెచ్చరించారు. సోమవారం పెన్షనర్ల జేఏసి స్టీరింగ్ కమిటీ సమావేశం స్థానిక మంచికంటి భవన్లో జరిగింది. ఎల్. గోపిచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పురుషోత్తం మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రెండు డిఆర్లు విడుదల చేయాలని, రెండవ పిఆర్సిని నియమించి ఐఆర్ ప్రకటించాలని, ఈహెచ్ఎస్ పథకాన్ని నగదు రహిత పథకంగా మార్చి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ టీచర్ల సర్వీస్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షన్లు నిర్ధారించాలని ఆయన కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెన్షన్ కమ్యూటేషన్ మినహాయింపు 12 ఏళ్లకు తగ్గించాలని పురుషోత్తం కోరారు. ఈహెచ్ఎస్ స్కీంను యూనివర్సిటీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు జిహెచ్ఎంసి, ఎయిడెడ్, మార్కెటింగ్ శాఖ పెన్షనర్లకు కల్పించాలని ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పురుషోత్తం కోరారు. సమావేశంలో జేఏసి స్టీరింగ్ కమిటీ సభ్యులు పరిశ పుల్లయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, ఎస్. రంగారావు, జే. వెంకటేశ్వర్లు, ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ పాతురు పాఠశాలలో పఠనోత్సవం

**ఆళ్లపల్లి, జూన్ 26 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని యుపిఎస్ ఫాతురు పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖలో ప్రవేశపెట్టిన పఠనోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు, ఆళ్లపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం భూక్య వీరన్న ముఖ్యఅతిథిగా పాల్గొనీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పఠనోత్సవ కార్యక్రమం 26. 6. 2023 నుండి 31.6. 2023 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాఠశాలలోని పిల్లలందరినీ 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చదివేలా చేయడమని, దీనికి ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి చారించి చదివేలా కృషి చేయడమే అన్నారు, అనంతరం విద్యా దినోత్సవం రోజున కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న భూక్య వీరన్న ను ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్. రమేష్. చిరంజీవి. హతిరామ్. నరేష్. మోహన్ బాబు. రాజు. సమ్మక్క. కవిత. యుపిఎస్ పాతూరు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# అశ్వారావుపేట బిఎస్‌పి నాయకుడిపై దాడికి ఖండన

**ఇల్లందు, జూన్ 26 (మనం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి మడకం ప్రసాద్ దొర పై బిఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని ఇల్లందు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇల్లందు బి ఎస్ పి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గ బి ఎస్ పి నాయకులు బాదావత్ ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో బి.ఎస్.పి పార్టీ నాయకులు మడకం ప్రసాద్ చేస్తున్న పని, ప్రజల్లో వస్తున్న ఆదరణ బీఎస్పీకి వస్తున్న ప్రజాదరణ ఒరవలేక అశ్వరావుపేట బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గుండాల దాడి హేయమైన చర్య అని అన్నారు. దోషులైన వారిని పోలీసులు వెంటనే అదుపులో తీసుకొని తగిన శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లతా కుల కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు తచ్చడి సత్యనారాయణ దొర, నియోజకవర్గ నాయకులు లోకేష్, రాజేష్ రామస్వామి,వాసు తదితరులు పాల్గొన్నారు



# మహనీయుల సంకల్పమే ఈ స్వేచ్ఛ జీవనం

## మహా జననేత మందకృష్ణ మాదిగ





**తల్లాడ జూన్ 26,( మనం న్యూస్):** మహనీయుల మార్గదర్శకాలే మన జీవిత ఆశయాలు కావాలని, వారిచ్చిన స్ఫూర్తితో జాతిని జాగృతి చేసేందుకు మనం సంసిద్ధమైన ఉండాలని సామాజిక ఉద్యమాల పితామహుడు, మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు మహాజన నేత మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. సోమవారం తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహణ పట్టారు. ఈ కార్యక్రమానికి మహాజననేత మందకృష్ణ మాదిగ హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఫలితమే ఈరోజు మనం పొందే ఈ స్వేచ్ఛ జీవనమని, భవిష్యత్తులో జాతి భవిష్యత్తు కోసం మనందరం కృషి చేయాలని కోరారు. ఆనాడు రిజర్వేషన్ల కోసం ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ ఈరోజు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన గుర్తు చేశారు ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ పెరుగుదల ,తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అదనంగా బియ్యం అందించడం, ఇలాంటి ఎన్నో సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరువ చేసిన ఘనత ఒక్క మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి సాధ్యమైందని అన్నారు. ఈ స్ఫూర్తిని తీసుకొని అనేక రకాల కుల సంఘాలు ప్రజా సంఘాలు ఏర్పడి ఆయా వర్గాల ఉన్నతి కోసం పాటుపడుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో దళితులను అన్ని రంగాలలో ముందుంచేందుకు నేనెప్పుడూ వెనకాడనని, నాకు సాధ్యమైనంతమేరా జాతి కోసం పనిచేయడానికి వెనకాడనని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఎంఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అధ్యక్షత వహించిన సభలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం డిసిఎంయస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు,తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, సర్పంచ్ తేళ్ళూరి కృష్ణయ్య,నాయకులు మువ్వ మురళీధర్ రావు,కేతినేని చలపతిరావు,ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, నాయకులు పాల్గొన్నారు.

# మాటూరుపేట,నిదానపురం గ్రామాల్లో పర్యటించిన జడ్పీ చైర్మన్



**మధిర,జూన్26(మనం న్యూస్):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సోమవారం పర్యటించారు. దీనిలోని భాగంగా మాటూరు పేట గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంజూరు చేసినటువంటి 10 ఎస్ డిఎఫ్ 10 లక్షల రూపాయల అంచనా చేసే సీసీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిదానపురం గ్రామంలో కోటిరెడ్డి అన్నయ్య దశదినకర్మ హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# విద్యార్థులు మనోధైర్యం కలిగి ఉండాలి

## –ప్రభుత్వ వైద్యులు రేవంత్



**ఆళ్లపల్లి, జూన్ 26 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్.ఎస్ పాఠశాలలో ప్రభుత్వ వైద్యుడు రేవంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు చెడు వేసనాలకు బానిస కాకూడదని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల చెడు వేసినాలకు బానిసై బంగారు భవిష్యత్తుని పాడు చేసుకోరాదని అన్నారు మానసికంగా దృఢంగా ఉంచేందుకు వైద్య ఆరోగ్యశాఖ వారి సూచనల మేరకు వైద్యుల పిల్లలకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఏమైనా మానసిక ఒత్తిడి సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ ఉంటుంది విద్యార్థులు నేరుగా చరవాణి ద్వారా సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేశారు అని తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం...



**దమ్మపేట, జూన్ 26(మనం న్యూస్) :** రాహుల్ గాంధీని ఢిల్లీలో కలిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దమ్మపేట మండల కేంద్రంలోని వైయస్సార్ బొమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి వర్గీయులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి వెంట కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు తెలిపారు. యువ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనటం అందరి దృష్టి ని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పొంగులేటి యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, చిన్న శెట్టి యుగంధర్, జట్టి వెంకటేష్, రావు రవిశంకర్ (పండు),సాయిల నర్సి,పర్వతనేని ప్రసాద్,ప్రవీణ్, ఆళ్ళ పండు, భూషణం,పసుమర్తి పెదబాబు,నాగేంద్ర, చిలక శ్రీను,గుల్లపుడి వెంకటేశ్వరరావు,చిన్నాసెట్టి మధు,గోపి,గుర్రం మలేష్,గుల్ల రాంబాబు, కొరస రవి, కాక రమేష్, కొర్స శ్రావణ ,పునెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాల వినియోగం,

# అక్రమ రవాణాపై అవగాహన ఉండాలి

### అపరిచిత వ్యక్తులు ఇచ్చే ప్యాకింగ్‌లను రవాణా చేయవద్దు

### ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి





**ఇల్లందు, జూన్ 26 (మనం న్యూస్):** మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు న్యాయ సేవా అధికార సమితి చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక,దినోత్సవన్నీ పునస్కరించుకొని ఇల్లెందు ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి వివరించారు. తెలిసిన వ్యక్తుల ద్వారా గాని తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని వివరించారు. తెలియకుండానే కొన్ని తప్పులు జరిగిపోయే అవకాశం ఉన్నందున విద్యార్థినులు మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని రవాణా చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ బాడీ వైస్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్ నాయక్, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కె.ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు బోడ వినయ్ , ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ , బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## తహశీల్దార్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరసన



**వైరా, జూన్ 26(మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైరా తాహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వైరా తాహసీల్దార్ అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పైడిపల్లి సత్యనారాయణ, టీవీ కృష్ణయ్య సూరి మాట్లాడుతూ రెండవ పిఆర్సి ప్రకటించాలని, ఐఆర్ ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు చెల్లించాలని, డిఏ బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని, 1 శాతం జీతం కట్ చేసి కార్పొరేట్ హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందించాలని, 398 రూపాయల వేతనంతో నియమించబడిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఇవ్వాలని, కమ్యూటేషన్ మినహాయింపు 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలు తగ్గించాలని, కనీస పెన్షన్ 30 వేల రూపాయలు ఇవ్వాలని, ఈ కుబేరలో పెండింగులో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని తదితర రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి, కోశాధికారి నడిపల్లి పెంటయ్య, టిఎన్.యుఎస్ జిల్లా అధ్యక్షులు జి.సూర్యం, టీఎస్ యూటీఎఫ్, పిఆర్టియు, టిపిటిఎఫ్, ఎస్టిఎఫ్ వైరా మండల అధ్యక్షులు బి.శ్రీనివాసరెడ్డి, వి.నరసింహారావు, వి.రాంబాబు, పి.ఉపేందర్ రావు, రిటైర్డ్ ఏఎస్ఐ చింతోజు నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మారకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, పోలీసులు ర్యాలీ

**వైరా, జూన్ 26(మనం న్యూస్ ) :** వైరా మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా వైరా పోలీస్ డివిజన్ పరిధిలో విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి రెహమాన్ మాట్లాడుతూ



మారకద్రవ్యాల వాడకం ద్వారా మత్తు పదార్థాలకు బానిసలుగా మారి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, యువత వారి జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థుల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు వ్యసనాలు కార్యక్రమాలకు పాల్పడుతున్న పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు వాడకం పట్ల ప్రజల చైతన్యవంతులు కావాలని వైరా పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్మాణస్య ప్రదేశాల్లో గాని బహిరంగ ప్రదేశాల్లో గాని ధూమపానం మద్యపానం చేసే యువకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైరా సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి మాదక ద్రవ్యాల అమ్మకాలకు తావు ఇవ్వమనితెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కేసులు పెడుతున్నామని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే నేటి విద్యార్థులే ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా సీఐ సురేష్, వైరా ఎస్ఐ మేడ ప్రసాద్ విద్యార్థులు పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సాయినాథునికి భస్మం (విభూది)తో 'అభిషేకం'

**ఖమ్మం, జూన్ 22 (మనం న్యూస్):** గాంధీచౌక్ వరప్రదాత షిర్డీసాయి మందిర 13వ వార్షికోత్సవం సందర్భంగా గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా గణపతి పూజ , మంటప ఆరాధన శ్రీ సాయినాథునికి భస్మం (విభూది)తో 'అభిషేకం' మరియు మృత్యుదోష నివారణార్థం రుద్రహోమం ' సాయి హారతులు , నీరాజన మంత్రపుష్పము , చతుర్వేదస్వస్తి , పవళింపుసేవ వంటి కార్యక్రమాలను నిర్వహించామని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ళ వెంకట జగన్మోహన్రావు లు తెలిపారు . అంగరంగ వైభవంగా , కనుల పండుగగా జరిగే ఆదిదంపతులైన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .

## సింగరేణి జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ బాధ్యతలు స్వీకరణ

**ఇల్లందు జూన్ 26 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్ ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్,ఎస్టేట్ అధికారి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



**ఇల్లందు ఏరియాలో స్వచ్ఛత పక్వాడా–2023నిర్వహణ**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా 'చేయి చేయి కలుపుదాం – స్వచ్ఛ ఉద్యమం చేపడదాం' అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాలను పురస్కరించుకుని ఇల్లందు ఏరియా లోని జె. కె. ఉపరితల గని, జి.యం కార్యాలయం, జె.కె కాలనీ, రొంపేడు గ్రామాలలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని స్నేహ. భాషా. కళా బృందం చే దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్. సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్. లు ముఖ్యఅతిథులు గా హాజరై వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఒక గొప్ప కార్యక్రమం అని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విధిగా తమ గృహాలను ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదే విధం గా స్నేహ భాషా కళా బృందం చే దృశ్య మాధ్యమం ద్వార ప్రజలకు, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కళ ద్వార పరిశుభ్రత పై అవగాహన కల్పించడం వలన కార్యక్రమం ప్రభావం ప్రజల పై ఎక్కువగా ఉండి అందరూ పరిశుభ్రత చర్యలు పాటిస్తారని వారు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఓ. టు. జియం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహనరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జెకె ఓ సి మేనేజర్ పూర్ణచందర్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, డి. వై. పి.యం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రంగ నాథ్, సేవా సెక్రటరీ విజయ, సులక్షణ, ఇతర సేవా సభ్యులు, గ్రామాల ప్రజలు తదితరులుపాల్గొన్నారు.


**సింగరేణి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టమ్ పై అవగాహన**

ఇల్లందు ఏరియాలోని స్థానిక వైసి ఓఎ క్లబ్లో లో సోమవారం సింగరేణి కాంటాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టం పై అవగాహన కార్యక్రమాన్ని డి.జి. యం (ఐ.టి) హరిశంకర్ కొత్తగూడెం – కార్పోరేట్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య సదుపాయం వారి డైలీ అటెండెన్స్ ను సింగరేణి కాంటాక్ట్ ఎంప్లాయిస్ మేనేజ్మెంట్ సిస్టం అను వెబ్ అప్లికేషన్ నందు కలిగి ఉన్న విధివిధానాల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్(ఐ.టి)నాగ దీప్తి, డి. వై. పి.యం కృష్ణ ఇతర అధికారులు ఉద్యోగులుతదితరులుపాల్గొనారు.

## ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళల కళాశాలలో వ్యోమగామి తో గూగుల్ మీట్ ద్వారా ముఖా ముఖి

**ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 26(మనం న్యూస్) :** స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల లో నేడు అనలాగ్ వ్యోమగామి జాహ్నవి దంగేటి గూగుల్ మీట్ ద్వారా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాహ్నవి తన లక్ష్యాలు, అనుభవాలను విద్యార్థులతో పాలుపంచుకున్నారు. పంజాబ్లో బీటెక్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న జాహ్నవి తన అంతరిక్ష కలల కోసం చేసిన ప్రయత్నాలు, పొందిన ట్రైనింగ్, అక్కడ ఎదురైన అనుభవాలను విద్యార్థుల తో పంచుకున్నారు. 19 ఏళ్ల వయస్సు లో నే జాహ్నవి దంగేటి దక్షిణ పోలాండ్లోని క్రాకోవ్లోని అనలాగ్ ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ సెంటర్ నుండి అనలాగ్ ఆస్ట్రోనాట్ ప్రోగ్రామ్ను పూర్తి చేసిన అతి పిన్న వయస్కురాలిగా చరిత్ర సృష్టించింది . స్పేస్ ఫ్లైట్ శాస్త్రీయ అధ్యయనాలను నిర్వహించడానికి యూరోపియన్ స్పేస్ నిపుణులు ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఏజెన్సీ అయిన అఅఖీఇలో ఆమె రెండు వారాల శిక్షణా కార్యక్రమాన్ని (జూన్ 14 నుండి 25 వరకు) పూర్తి చేసింది . తన శిక్షణ కార్యక్రమం లో భౌతిక, మానసిక సామర్థ్యాలను పరీక్షించారని. వాటిని ఎలా ఎదుర్కొన్నారు తెలియచేసారు. చంద్రుడిపై అడుగుపెట్టిన తొలి ఇండియన్ అని అనిపించుకోవడమే తన లక్ష్యం అని. తనలా ఈ





రంగంలో ముందుకు రావాలని అనేక మంది ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం మొండి పట్టుదలతో లక్ష్యాలను నెరవేర్చుకోవాలని. ఇటువంటి వారి గాథలు వినడం వల్ల విద్యార్థులు ప్రేరణ పొందుతారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తెలిపారు. ఇటువంటి అవకాశాలు కల్పించినటువంటి కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకి ఎంతో రుణపడి ఉంటామని కళాశాల ఎప్పుడు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడుతుందని, దానికోసం ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ లిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకుల మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలు,పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### జనసేన ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి మిరియాల రామకృష్ణ

**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్):** నగరంలో నిబంధనలు కు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని జనసేన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి మిరియాల రామకృష్ణ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ,డిఈ ఓ సోమశేఖర్ శర్మ కి వినతిపత్రం అందజేశారు.అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారు అని,అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని ,అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు బండారు రామకృష్ణ,ఖమ్మం నగర అధ్యక్షులు మెడబోయిన కార్తిక్, ప్రధాన కార్యదర్శి యాసంనేని అజయ్ కృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాణాల శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు వెల్లంకాండ ఉపేందర్, రఘునాధపాలెం మండల నాయకులు సఛ్చా స్రవంత్ కన్న, జనసేన విద్యార్థి విభాగం నాయకులు గంగాధర్,విజయ్,రాకేష్, ఉదయ్ జనసైనికులు నరేంద్ర , విక్రమ్ , శ్రవణ్,దుర్గ ,లికేష్ , వాసు, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, జూన్ 26(మనం ప్రతినిధి):** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి గ్రీవెన్స్ లో దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించారు.ఈ సందర్భంగా గార్ల మండలము బాలాజీ తండా గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధ బోయిన రాంబయమ్మ తనకు శేరిపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 335 లో నాలుగెకరాల 13 గుంటల భూమి 1980 సంవత్సరం నుండి తమ స్వాధీనంలో ఖాస్తులో ఉన్నామని గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన లిస్టులో తన ఒక్కరికే పాస్బుక్ రాలేదని తన పేరు లిస్టులో లేదని విచారించి తనకు పట్టా పాస్ బుక్ ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన కుందూరు వెంకట్ రామ్ రెడ్డి తను మొదకాలు బాధపడుతున్నానని,రెండు కళ్ళు సరిగా కనపడటం లేదని దివ్యాంగుల పెన్షన్ కు సంబంధించిన అన్ని అర్హతలు సర్టిఫికెట్లు ప్రభుత్వం ద్వారా ఉన్నవని పింఛన్ ఇప్పించి ఆర్థికంగా ఆదుకోగలరని కోరారు. మహబూబాబాద్ మండలం ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన ఎస్కే సవేరా తను డిగ్రీ పూర్తి చేసి ఏ.ఎన్.ఎం ట్రైనింగ్ అర్హత కలిగి ఉన్నానని తను రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని తనకు నలుగురు పిల్లలు ఉన్నారని ఆర్థికంగా కుటుంబపోషణ ఇబ్బందిగా ఉందని ఉపాధి ఇప్పించి ఆదుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామానికి చెందిన అన్నారపు యాదగిరి గత కొన్ని సంవత్సరాల క్రితం అనివార్య కారణాల వలన వేరే గ్రామానికి వలస వెళ్లినామని కానీ నారాయణపురం గ్రామంలో సర్వేనెంబర్ 150/ఎ లో తమ కుటుంబ సభ్యులకు 31 ఎకరాల భూమి ఉందని తమ భూమిని ఇతర రైతులు అక్రమించుకున్నారని తమ భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించి రిపోర్టును ఇవ్వగలరని కోరారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో వచ్చిన (148) దరఖాస్తులను సత్వర పరిష్కారానికై అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో డిఆర్డిఓ సన్యాసయ్య జెడ్పిసిఓ రమాదేవి డి డబ్ల్యూ ఓ వరలక్ష్మి వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంల పరిశీలన పటిష్టంగా చేపట్టాలి



**మహబూబాబాద్, జూన్ 26 (మనం ప్రతినిధి):** ఈ.వి.ఎం. ల పరిశీలన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ లో చేపడుతున్న పరిశీలన కార్యక్రమ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ.వి.ఎం. ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో బ్యాలెట్ యూనిట్ లు 958, కంట్రోలింగ్ యూనిట్ లు 750 ఉండగా 810 వి.వి.పాట్ లు ఉన్నాయని మొత్తంగా 2518 ఉన్నాయన్నారు. కొత్తగా జిల్లాకు బ్యాలెట్ యూనిట్ లు 185, కంట్రోల్ యూనిట్ లు 136 ఉండగా 60 వి.వి.పాట్ లు వచ్చాయని, మొత్తంగా 381 ఉన్నాయన్నారు.పాతవి కొత్తవి కలిపి 2899 ఈ.వి.ఎం. లను అధికారులు సమగ్రంగా పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలన్నారు.పరిశీలనకు కావసిన ఏర్పాట్లు పూర్తి అవగాహనతో చేపట్టాలన్నారు.కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసీల్దార్ ఇమ్మనియెల్, ఎన్నికల సెక్షన్ తహసీల్దార్ రాఘవ రెడ్డి, సిబ్బంది రంజిత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపి బంద్..



**తొర్రూరు, జూన్ 26 (మనం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తొర్రూర్ లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తరగతులు బహిష్కరణ చేసి బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగదారి సిద్దు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు పాఠశాల విద్య ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.కనీసం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా అందించలేదని తెలిపారు.దశాబ్ది ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని ఎద్దేవా చేశారు. కార్పోరేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల పై తీవ్ర ఆర్థిక భారం మోపుతుంటే కేసీఆర్ సర్కారు మొద్దు నిద్ర వీడడం లేదని ఎద్దేవా చేశారు.ఫీజుల నియంత్రణ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పేద బడుగు వర్గాలకు విద్య ను దూరం చేసెవిధంగా కేసీఆర్ సర్కారు పనిచేస్తుంది అని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలో పాఠ్య పుస్తకాలు వెంటనే అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి అని, స్కూల్ యూనిఫాం అందరికీ అందించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్,యూనిఫామ్స్, మెటీరియల్ పేరుతో ఫీజుల దోపిడి ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు ధనుష్,సాయి, గణేష్, మహేష్, శివ పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర స్థాయి బృందం



**పెద్దవంగర, జూన్ 26, (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ జూన్ 26 నుండి జూలై 31 వరకు విద్యార్థులకు పఠన నైపుణ్యం పెంపొందించడం కోసం పఠనోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుంది, కావున సోమవారం రోజున మండలంలోని అవుతాపురం జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలకు వచ్చిన డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలోని రాష్ట్రస్థాయి బృందం పట్టణోత్సవ కార్యక్రమం తీరుతెన్నులను పరిశీలించారు, ఈ బృందం సభ్యులు పాఠశాల విద్యార్థులతో ముచ్చ టించారు, ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు అల్లందాసు బిక్షం, ఉపాధ్యాయులు సాగర్, రవికుమార్, రమేష్, రవి, నర్సింగరావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## కాంగ్రెస్ గెలిస్తే రూ.500 కే గ్యాస్ సిలెండర్
### ముల్కనూరు లో కాంగ్రెస్ గడపగడప ప్రచారం



**గార్ల, జూన్ 26(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 500 రూపాయలకే ప్రజలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారంనాడు ముల్కనూర్ గ్రామంలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వరంగల్ రైతు డిక్లరేషన్,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రజలకు కరపత్రాలు పంచుతూ తెలియజేశారు. ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు 2లక్షల రుపాయాల ఋణమాఫీ ఒక్క కాంగ్రెస్ పార్టితోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే 500 రుపాయాలకే గ్యాస్ సిలెండర్ అందిస్తామని అన్నారు. ముల్కనూరు పంచాయతీ గుండె గ్రామంలో నిలువ నీడ లేక పాకలో నివాసం ఉంటున్న మహిళకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటి నిర్మాణం కోరకు పార్టీ సహయం చేస్తుందని ఆయన హమి ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలుపించవల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఏ- బ్లాక్ అధ్యక్షులు ఎంఏ జలిల్, గార్ల మండల మాజీ ఎంపిపి, ముల్కనూర్ ఎంపిటిసి మాళోత్ వెంకట్ లాల్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి క్రిష్ణ గౌడ్, స్త్రీ శక్తి అవార్డ్ గ్రహిత శంషద్ బేగం,నాయకులు ఎద్దు రవి,కోంగ రాము,బయ్యారం మండల పార్టీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్,వట్టం నాగేశ్వరావు,మధార్,బాపనపల్లి సుందర్, గుగులోత్ హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్




**మహబూబాబాద్ రూరల్, జూన్ 26(మనం న్యూస్) :** ఏబీవీపీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అచ్చ సుజిత్, నాయకులు గంధసిరి రూకేష్ రేవంత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ జట్టుకు గార్ల యువకులు



**గార్ల, జూన్ 26(మనం న్యూస్):** జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ జట్టులో గార్ల పట్టణానికి చెందిన యువకులు ఎంపికైనట్లు గార్ల బాస్కెట్ బాల్ క్లబ్ కార్యదర్శి సూత్రపు జయశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్ లో గార్ల పట్టణం జీవంచిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి శ్రీవెక్ సిద్ధార్థ, ఉప్పరి ధనుష్ సిధార్థ, మరెడ్డి రోహిత్ లు రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికైనట్టు అన్నారు. వీరు హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గననున్నట్లు జయశంకర్ తెలియజేశారు. గార్ల బాస్కెట్ బాల్ కోర్టు లో ఉన్నటువంటి అరకొర వనరులతో ఇప్పటికీ రెండు సార్లు వీరిని రాష్ట్ర స్థాయిలో ఆడించటం జరిగిందని గార్ల బాస్కెట్బాల్ కోర్టులో పూర్తి స్థాయి వసతులు కల్పిస్తే ఇంకా చాలా మంది యువకులను రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు గార్ల బాస్కెట్ బాల్ సీనియర్ క్రీడా కారుడు క్లబ్ సెక్రెటరీ సుత్రపు జయశంకర్, బాస్కెట్ బాల్ కోచ్ రెడ్డిమళ్ళఉమేష్,ఉప్పరి శ్రీను, కత్తుల ప్రశాంత్, బూర్ల శేకర్,ఏసమల రాజశేఖర్, ,మహేష్, తోడేటి రాము,గినరపు శేకర్ ,అలవాల పవన్ కుమార్ ప్రశంసించారు.

# ఇండోర్ నగరంలో పారిశుధ్య నిర్వహణ విధానాలు అద్భుతం

## మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి

**మహబూబాబాద్, జూన్ 26 (మనం న్యూస్) :** ఇండోర్ నగరంలోని జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ విధానాలు అద్భుతమని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్ మోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్న రాణి పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీలో అవలంబిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలను అధ్యయనం చేయుటకు మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి మున్సిపల్ పాలకమండలి బృందంతో కలిసి నిర్వహించిన ఇండోర్ స్టడీ టూర్ సోమవారంతో ముగిసింది. ఈ అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం వార్డు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఇండోర్ సిటీలోని నమో గ్లోబల్ గార్డెన్, ఇండోర్ సిటీలోని 32వ వార్డును సందర్శించి వార్డులో డోర్ టు డోర్ చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి పనితీరును స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఇండోర్ క్లిన్ సిటీ పనులపై సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిపుణురాలు శ్రద్ధా సింగ్ నిర్వహించిన ప్రదర్శనలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డి ఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్ , సూర్ణపు సోమయ్య , వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటరీ అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్,





సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు బానిస కారాదు..

## జెడ్పి సీఈఓ రమాదేవి

**మహబూబాబాద్ జూన్ 26:(మనం న్యూస్) :** యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా సమాజ పరంగా ప్రతి ఒక్కరి కర్తవ్యం అని జడ్పీ సీఈవో రమాదేవి అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ సీఈవో రమాదేవి పాల్గొని మాట్లాడారు. గత 36 సంవత్సరాలుగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. మాదక ద్రవ్యాలను ప్రోత్సహిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారన్నారు. మాదకద్రవ్య రహిత సమాజమే ప్రజల ధ్యేయం కావాలని హింసను విడనాడే సంస్కృతిని పెంపొందించుకోవాలన్నారు. హింస వలన బాధితులైన వారికి మద్దతుగా నిలబడి వారి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మంచి మార్గంలో నడిచి చెడు అలవాట్లకు ప్రేరేపితులు కాకుండా యువత తమ జీవితాలను




మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. ఈ చట్టం చాల కటినమైన చట్టమని మాదక ద్రవ్యాల కేసులో శిక్షర్హులు అయితే బెయిల్ పొందటం కూడా చాల కష్టమన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల పై మిషన్ పరివర్తన పోస్టర్ ను విడుదల చేశారు. అదేవిధంగా అధికారులు మాదక ద్రవ్యాల వినియోగ నిరోధం పై సంతకాలు చేశారు.అంతకుముందు స్థానిక కురవి గేట్ నుండి ఐడిఓసి వరకు విద్యార్థులచే పోలీసుల శాఖతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ అధికారి వరలక్ష్మి , జిల్లా విద్యాధికారి రామారావు, సిడబ్ల్యుసి చైర్మెన్ నాగవాణి, అదనపు ఎస్పి చెన్నయ్య, సిడిపిఓ డెబోరా, సఖి శ్రావణి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గృహలక్ష్మి పథకంలో 5శాతం రిజ్వేషన్స్ అమలు చేయాలి

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎస్డి కాజా డిమాండ్

**కురవి జూన్ 26 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎస్డి కాజా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వంత స్థలం కలిగిన నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 3లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడానికి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందులో ఇందులో ఎస్సీ లకు 20 శాతం, ఎస్టి లకు 10 శాతం,బీసీ మరియు మైనార్టీలకు 50 శాతం రిజ్వేషన్స్ తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం



వికలాంగులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్స్ వికలాంగులకు అమలు చేయాలని కోరారు. వికలాంగుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రచారం చేసుకుంటున్నారే తప్ప చట్ట ప్రకారం దక్కవల్సిన రిజర్వేషన్స్ అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలో వికలాంగులకు 5 శాతం రిజ్వేషన్లు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి వారు అన్నారు సార్కే రామయ్య, పాసిన మల్లయ్య, కొమర సుశీల, ఒరిగంటి శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండగను ఆనందంగా జరుపుకోవాలి...కలెక్టర్

**మహబూబాబాద్ జూన్ 26(మనం ప్రతినిధి):** బక్రీదు పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. సోమవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో బక్రీద్ పండుగ ఏర్పాట్లను మత పెద్దలతోనూ సంబంధిత అధికారులతోనూ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముస్లిం సోదరులు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకునేలా అధికారులు సహకరించాలన్నారు మున్సిపాలిటీ అధికారులు బక్రీద్ పండుగ రోజు నీటి సరఫరా పారిశుధ్యం పనులను అదనంగా చేపట్టాలన్నారు అదే విధంగా నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీదు పండుగ ప్రతి ఒక్కరిని సమాంతరంగా గౌరవించేందుకు జరుపుకునే పండుగని తెలియజేశారు. పోలీస్ శాఖ అధికారులు చెక్ పోస్ట్ లు తనిఖీ చేయాలని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అక్రమంగా తరలించే వాటిని నిలుపుదల చేసి సంరక్షణకు నిర్దేశించిన ప్రత్యేక ప్రాంతాలకు తరలించాలన్నారు. అదేవిధంగా ప్రార్థనా స్థలాలను శుభ్రపరుస్తూ ఎటువంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారి వెంకట్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మత పెద్దలు షేక్ రజాలి, ఎండి షకీల్, అఖిల్, మహబూబ్ బాషా, సయ్యద్ లతీఫ్, షేక్ తాజుద్దీన్, ఎండి షబ్బీర్ , ఎస్.కె కాజా పాషా పాల్గొన్నారు.



# నేడు సికిల్ సెల్ అనీమియా ప్రోగ్రాం ప్రారంభం

## డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హరీష్ రాజు

**మహబూబాబాద్, జూన్ 26: (మనం న్యూస్) :** మహ బూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో, మంగళ వారం ప్రధానమంత్రి మోడీచే సికిల్ సెల్ అనీమియా ప్రోగ్రాం ప్రారంభోత్సవం వర్చువల్ గా చేయబడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజు తెలిపారు. జిల్లాలో జిజిహెచ్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, మరియు ఆరోగ్య ఉప కేంద్రాలలో,ఈ ప్రోగ్రాం చేయబడుతుందనన్నారు.ఏర్పాట్ల గురించి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్ , డి ఐ ఓ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్ , సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిప్యూటీ డెమో ఇన్చార్జి కెవి రాజు, డిపిఓ రుక్ముద్దీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, మరియు జిజిహె హెచ్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మరియు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వెంకట్ లకావత్ , పర్యవేక్షించారు. డి ఈ ఐ సి మేనేజర్ జ్ఞానేశ్వర్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శాలిని , డి ఐ సి సిబ్బంది పాల్గొన్నారు .



# ఎస్సీ ఎస్టీలకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలి

## తెలంగాణ రైతు సంఘం, కెవిపిఎస్ డిమాండ్

**మహబూబాబాద్, జూన్ 26: (మనం న్యూస్) :** ఎస్సీ ఎస్టీలకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గోనెగంటి రాజన్న దొడ్డేల రామ్మూర్తి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వ ు హ బ ూ బా బా ద్ మండలంలోని .బలరాం తండా.అమనగల్. సోమ్లా తండా..సాధు తండా. మల్యాల. గ్రామపంచాయతీలలో ఎస్సీ ఎస్టీలు బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను ప్రజాసంఘాల నాయకులు అడిగి తెలుసుకున్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీల కొరకు ప్రభుత్వం ఇస్తానని చెప్పినటువంటి వాగ్దానం ఎవరికి మండలంలో అమలు కావట్లేదని వారన్నారు ఉపాధి హామీ పనుల్లో పనులు చేసినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా కూలీలకు డబ్బులు అందడం లేదని ప్రజలు చెప్పారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లు రాక అధికారుల దృష్టికి అనేకసార్లు ప్రజలు తీసుకెళ్లిన పరిష్కారం కావట్లేదని సర్వే బృందానికి చెప్పారు 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు అన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత బంధు పథకాన్ని బీసీలకు ప్రకటించిన బీసీ బందును దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించి ప్రభుత్వం. తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ జోగియా నాయక్ .ధర్మారపు సుధాకర్. సుగుణమ్మ. వెంకటలక్ష్మి .తొట్ల సాలమ్మ నరేష్ .రాములు బుచ్చమ్మ. మంగ్యా .సత్తి భూక్యచంద్రు .తదితరులు పాల్గొన్నారు



# ఓఎమ్ఆర్ షీట్‌పై వేలిముద్ర వేయాలి

## – గ్రూప్–4 అభ్యర్థులకు కలెక్టర్ సూచనలు



**మహబూబాబాద్, జూన్ 26 (మనం ప్రతినిధి):**–గ్రూపు– 4 పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రంలో పరీక్ష ముగిసే ముందుగా ఓఎంఆర్ షీట్ పై వేలిముద్ర వేయటం ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోరాదని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జులై ఒకటో తారీకు న నిర్వహించబోయే గ్రూపు– 4 పరీక్షల కు హాజరవుతున్న యువతకు ప్రత్యేక సూచనలు చేశారు. గ్రూపు –4 పరీక్షలకు జిల్లాలో 14 207 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుచున్నందున 46 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి 8.30 వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలన్నారు ఉదయం 10 గంటలకు గ్రూప్–4 పరీక్ష ప్రారంభం కానున్నందున యువత సకాలంలో చేరుకోవాలని ఉదయం 9.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల లోనికి అనుమతిస్తామన్నారు. అదే విధంగా మధ్యహన్నాం 1 గంట నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రూప్–4 పరీక్ష అభ్యర్థులను మధ్యాహ్నం 2.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తామన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయించాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు బూట్లు వేసుకొని పరీక్షా కేంద్రాల లోనికి రాకూడదని, సెల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులను అదేశించామన్నారు. పరీక్షా కేంద్రంలో బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రూప్–4 పరీక్ష నిర్వహణకు జిల్లాను తొమ్మిది రూట్స్ గా విభజించామని, 18 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు అదే విధంగా 46 కేంద్రాలకు 46 మంది లైసన్ ఆఫీసర్స్ నియమించడం జరిగిందని అదనంగా లైసెన్ ఆఫీసర్స్ రిజర్వులో ఉంచామన్నారు. గ్రూప్–4 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం కూడా చేపట్టినట్లు కలెక్టర్ తెలియజేశారు



# నకిలి విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు

## – గుండెపుడిలో 40.5కేజీల పత్తివిత్తనాలు పట్టివేత
## – ఇద్దరిపై కేసు, పరారీలో ఓ నిందితుడు
## – వివరాలు వెల్లడించిన తొర్రుర్ డీఎస్పీ ఏ. రఘు

**మరిపెడ, జూన్ 26(మనం న్యూస్):** నకిలి విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు ప్రయోగిస్తామని, రైతులు వ్యవసాయాధికారులు సూచించిన అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని తొర్రుర్ డీఎస్పీ ఏ.రఘు అన్నారు. మరిపెడ మండలంలోని గుండెపుడిలో నిషేధిత విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ రఘు మరిపెడ పీఎస్ లో వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ పవన్ కూమార్ గుండెపుడి గ్రామ శివారు లో రేఖ సురేష్ వ్యవసాయ క్షేత్రం వద్ద తనిఖీ నిర్వహించగా రెండు బస్తాలలో 90 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్స్ ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన విత్తనాలు 40.5కేజీలుండగా ఇది ప్రభుత్వం నిషేదించిన బీటీ–3 గా వ్యవసాయశాఖ అధికారులు నిర్ధారణ చేశారన్నారు. వీటి విలువ సుమారు రూ.1.35లక్షలు ఉంటుందని వాటిని స్వాధీనం చేసుకుని మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన రేఖ సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివకుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా శివకుమార్ పరారీలో ఉన్నాడని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ విత్తనాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మక్కపేట వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. నకిలి విత్తనాలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ దూలం పవన్ కుమార్, కే క్రాంతి కుమార్, డ్రైవర్ సందీప్ లను డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సీఐ ఎన్ సాగర్, వ్యవసాయ అధికారి వీరాసింగ్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# మనిషి తలరాతను మార్చేది చదువు ఒక్కటే.....

## డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్



**గార్ల, జూన్ 26(మనం న్యూస్):** ప్రతి మనిషి తలరాతను మార్చే సామర్థ్యం ఒక్క చదువుకే ఉందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మీ భవిష్యత్తును మీరే మార్చుకోగలుగుతారని గార్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు.సోమవారంనాడు గార్ల మండల పరిధిలోని సూర్య తండాలో మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు స్పోర్టట్స్ యూనిఫాం స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్సులు పెన్సిల్లు పెన్నులు ఫస్ట్ క్లాస్ పిల్లలకు పలకలు డ్రాయింగ్ బుక్స్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుగల్ కిషోర్ సమక్షంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అందజేశారు. అనతరం డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ తినటానికి లేని పెద గిరిజన కుటుంబంలో పుట్టి మేము చదువుకున్నందుకే ఈ స్థాయిలో ఉన్నామని విద్య యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. సమాజంలో ప్రతిఒక్కరూ రాబోయే బావిభారత తరాలకు ముఖ్యంగా మెరుగైన విద్య మరియు వైద్యం అందేలా కృషి చేయాలనీ , చదువును కొనలేని పరిస్థితిలో ఉన్న పెదలే నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపుతున్నారని, కాబట్టి ఆ నమ్మకాన్ని రెట్టింపు స్థాయిలో నిలపెట్టుకోవటానికి ప్రభుత్వా ఉపాధ్యాయులు కృషి చేస్తూ మట్టిలో మాణిక్యలను వెలికి తీసి సమాజానికి అందించటానికి సహకరించాలన్నారు. పిల్లలు ఏటువంటి సమస్యలు ఉన్నా ఎల్లవేళలా అన్ని విధాలుగా సహకారం అందించటానికి ముందుంటానని అన్నారు. చిన్న పిల్లలకి ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా హెల్త్ కేర్ క్యాంప్ లను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలక్ష్మీ, ఫార్మసిస్ట్ సుందర్ లాల్, ఏ ఎన్ ఎం తార, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అడ్వకేట్ కాంతారావు, ధరవత్ నవీన్, జేత్రం నాయక్, వినోద్, గోపాకృష్ణమూర్తి, గ్రామస్థులు , యువత పాల్గోన్నారు.

# మహిళపై దాడి చేసిన వారిపై కేసు నమోదు...

## ఎస్ఐ బానోత్ వెంకన్న.

**గార్ల జూన్ 26(మనం న్యూస్):** గార్ల మండల పరిధిలోని ముల్కనూరు పంచాయతీ గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ విజయ లక్ష్మన్ అనే మహిళ సోమవారంనాడు ఇచ్చిన పిర్యాదు మేరకు ఆమెపై దాడికి పాల్పడిన గుగులోత్ రాంచందర్ శైలజ, కౌసల్య, దిలీప్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. అదేవిధంగా ఎర్ర మట్టి తండా రాజు తండా గ్రామానికి చెందిన భూక్యా జ్యోతి అనే మహిళ భర్త భూక్యా దసరామ్, అత్త మామ నాగమణి మంగ్యాలు అధనపు కట్నం తేవాలంటూ వేదిస్తుండటంతో బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు వారిపై వర కట్నం వేధింపు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలియజేశారు.

# ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర



**ఖమ్మం, జూన్ 26(మనం న్యూస్) :** జగన్నాథుడు సుభద్ర బలరాముడు రథం పూలవాలలతో అలంకరింపబడి అంగరంగ వైభవంగాఅత్యంత వైభవోపేతముగా హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరేభక్తులంతా భవనామం చేసుకుంటూ నృత్యం చేసుకుంటూ మేళ తాళములతో అశేష భక్తజన సందోహంలో ఆనందదాయకంగా కొనసాగింది ఆధ్యాత్మిక వాతావరణము ఖమ్మం పట్టణంలో నెలకొంది ఈ రథయాత్ర వర్తక సంఘము వద్ద మొదలై, గాంధీచౌక్, పొట్టి శ్రీరాములు రోడ్డు, శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం గుండా, కాల్వవొడ్డు, పాత బస్టాండ్ ,వైరా రోడ్ మీదుగా, నాగార్జున ఫంక్షన్ హాల్ వద్ద రథయాత్ర ముగింపు సభ . ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులువిష్ణు స్వామి దాస్ , శ్రీ జీవదాస్ , నెల్లూరు నుండి తిరుపతి నుండి విజయవాడ నుండి వచ్చారు . ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ , సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్ , డిసిసి బ్యాంక్ ఛైర్మన్ కురాకల నాగభూషణం , చాంబర్ కామర్స్ చిన్ని కృష్ణారావు , 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు , పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత , ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు .

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి : సిపిఎం



**ఖమ్మం రూరల్, జూన్ 26(మనం న్యూస్) :** అమరుల ఆశయ సాధన కొరకు నేటి యువత కృషి చేయాలని సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు.మండలంలోని కొండాపురం గ్రామంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు గుర్రం సూరయ్య,సీపీఎం నాయకుడు గుర్రం వెంకట నారాయణ ల రెండో వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని నండ్ర ప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసాద్ మాట్లాడుతూ కొండాపురం గ్రామంలో సిపిఎం ఎదుగుదలకు వెంకటనారాయణ చేసిన సేవలను కొనియాడారు.ఎర్రజెండా చేతబట్టి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సూరయ్య,వెంకటనారాయణ లకు ఉందన్నారు.కరోనా మహమ్మారికి తండ్రి,కుమారులు బలికావడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు,దండ్యాల వెంకటేశ్వరరావు,తమ్మినేని వీరభద్రయ్య,బొడ్డు కోటయ్య,గుర్రం ఉపేందర్,బుర్ర ఉమ,కిషన్ రావు,గుర్రం గిరి,గోపి,దండ్యాల వాణి,మల్లెల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పున: రంగ ప్రవేశం చేసిన మడత రమా, వెంకట్ గౌడ్

**– ఇల్లందు నియోజకవర్గంలో తన వర్గీయులనే గెలిపిస్తానంటున్న మడత దంపతులు**
**– ఉప్పొంగిన అభిమానం.. ఉరకలేసిన ఉత్సాహం**
**– క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలివచ్చిన అశేష జనవాహిని.**
**– గజ మాలలు.. శాలువలు.. పుష్పగుచ్చాలు.. సత్కారాలతో హోరు.**
**– మడత వెంకట్ గౌడ్ యూత్ పటాస్‌లతో దద్దరిల్లిన సీతారామ టాకీస్ ఏరియా**
**– ప్రారంభమైన మడత దంపతుల క్యాంపు కార్యాలయం**








**ఇల్లందు, జూన్ 25 (మనం న్యూస్):** ఇల్లందు సీతారామ టాకీస్ వెనుక ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,లు మడత రమ, వెంకట్ గౌడ్. దంపతుల క్యాంపు కార్యాలయాన్ని బ్రాహ్మణోత్వముల వేదమంత్రాలనడుమ సాంప్రదాయ పద్ధతిలో ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సభా కార్యక్రమంలో టేకులపల్లి కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్. బయ్యారం గార్ల కామేపల్లి మండలాల మడత వెంకట్ గౌడ్ అభిమానులు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట గౌడ్ మూడున్నర సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా వెంకట్ గౌడ్ దంపతులు ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించారు... ఆనతి కాలంలో మడత రమ వెంకట్ గౌడ్ ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేస్తూ తనదైన శైలిలో తన రాజకీయ శైలి లో గతంలో కంటే ఏమాత్రం వెనకడుగు వేసేది లేదని కొన్ని ఆటుపోట్లకు రెండు అడుగులు వెనక కేశానే తప్ప మరొకటి లేదని ముడత వెంకట్ గౌడ్ అభిమానులు పేర్కొన్నారు. సింహం వేటాడేటప్పుడు రెండు అడుగులు వెనక్కి వేసి ఆ తరువాత తన వేట కొనసాగిస్తుందని ఆ వేటకు ఎదురు ఉండదు. అలానే మడత వెంకట్ గౌడ్ కొంతకాలంగా దూరంగా ఉన్న తన శైలిలో మార్పు రాలేదని రానున్న రోజుల్లో గతాన్ని తలపిస్తూ ఉరకలేసే ఉత్సాహంతో రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నారని ఆదివారం మడత వెంకట్ గౌడ్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ తన వారి అభిమానాన్ని చాటుకున్నారు. యువత అభిమానం ఉప్పొంగింది.. అన్ని వర్గాల ప్రజల ఉత్సవం ఉరకలేసింది.. వృద్ధులు ఆప్యాయతగా ముద్దాడుతూ ఆశీర్వదించారు.. తమ నేత వచ్చాడంటూ.. తమ వెంటే ఉంటాడంటూ సంతోషాన్ని వెళ్ళబుచ్చారు. ఆదివారం స్థానిక సీతారామ టాకీస్ వెనుక వీధిలో గల వ్యక్తా హౌస్ లో మడత దంపతులు క్యాంపు కార్యాలయాన్ని అదే బస్తీకి చెందిన ఆయన ఆత్మీయ మిత్రుడు, ప్రముఖ కూరగాయల వ్యాపారి గౌస్ ప్రారంభించారు. ముందుగా యువత పట్టకులు పేల్చి స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రమా వెంకట్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ కలసి తన పేరు మీద ఏక్తా హౌస్ లో మడత దంపతుల కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ కూరగాయల వ్యాపారి షేక్ గౌస్, ఇతర వర్గాల ప్రజలు ఒక వేదికగా కూర్చుని ఇష్ట గోష్టిగా మాట్లాడుకోవడం చర్చించుకోవడం స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి ఏక్తా హౌస్ను ఏర్పాటు చేసుకోవడం గొప్పగా ఉందన్నారు. మున్సిపాలిటీలోని 24 వార్డుల నుండి అన్ని వర్గాల ప్రజలు తన మీదున్న అభిమానంతో స్వచ్ఛందంగా తరలివచ్చి ఆశీర్వదించడం మర్చిపోలేని ఘట్టమన్నారు. ఏక్తా హౌస్ అంటేనే అన్ని కులమతాల ఐక్యతకు ప్రతీక కు అద్దమన్నారు. సుమారుగా 200 మంది అభిమానులు,మిత్రులు ,మహిళలు ,యువత, వృద్ధులు రావడం తమ మీదున్న ప్రేమ వానికి నిదర్శనం అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా వారు తమ మనసులో మా పేరును ఢచల్లగా నివ్వకుండా చెరగని నవ్వులతో సంతోషంగా వస్తూ పలకరిస్తున్నారంటే వారి ప్రేమకు మేము అజన్మాంతం రుణపడి ఉంటామన్నారు. ప్రజాభీష్టం మేరకు రానున్న ఎన్నికల్లో మా ప్రయాణం ఉంటుందన్నారు. ప్రజలే మాకు యజమానులని, మేము వారికి సేవకులమన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా కొన్ని వేల మంది ఆప్యాయత, అనురాగాలు, విశ్వాసం, నమ్మకం మాకు దక్కడం వేల కోట్లతో సమానం అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో అన్ని మతాల గురువులతో పూజలు, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సమస్యలుంటే అందరం కలిసి పరిష్కరించుకొని ముందుకు వెళ్దామని సూచించారు.

**నా సహకారం లేనిదే ఇల్లందులో ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవడం కష్టం.**

తన సహకారం, మద్దతు లేనిదే ఇల్లందులో ఎవరైనా ఎమ్మెల్యేగా విజయం సాధించడం కష్టతరంగా మారుతుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మాటలు అక్క సుతోనో.. అహంకారంతోనో అన్నట్లు కాదని ప్రజలను మరచిపోయి నియంతగా పాలించే వారందరికీ ఇది వర్తిస్తుందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన తర్వాత ప్రజలనే పట్టించుకోకుండా తమ స్వలాభం, స్వార్ధం కోసం రాజకీయ నాయకులు పనిచేయడం ఇల్లందు రాజకీయ దౌర్భాగ్యం అన్నారు. ఇన్నేళ్లుగా ప్రత్యక్షంగా రాజకీయంగా ప్రజలకు సేవ చేయలేకపోయినా నేడు ఏక్తా హౌస్ ప్రారంభోత్సవానికి ప్రజలందరూ తరలిరావడం ఆప్యాయత, సంతోషాన్ని అన్ని మున్సిపాలిటీల ప్రజల తమ పై చూపడం దీనికి నిదర్శనం అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాబలం తనకు సంపూర్ణంగా ఉందని నా ప్రయాణం ఎటువైపు ఉండాలో ప్రజలు, అభిమానులు, మిత్రులు నిర్ణయిస్తారన్నారు. క్యాంపు కార్యాలయం ప్రారంభించుకోవడం కోసం అహర్నిశలు కష్టపడిన యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదల డబల్ బెడ్ రూమ్ ఇల్లు కల కలగానే మిగిలిపోతోందా...



**తిరుమలాయపాలెం, జూన్ 26 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం కొలువు దీరాక పేద ప్రజల కష్టాలు తొలగిపోతాయని సంబరపడ్డారు. ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు వరాల జల్లు కురిపించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే అంతకంటే గొప్పగా పేదవారు ఉండడానికి డబల్ బెడ్ రూమ్ లను కట్టించి ఇస్తామని ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేశారు.అంత బాగానే ఉన్నా కొన్ని గ్రామాలలో నిర్మాణాలు స్లాబ్ దశలో, మరికొన్ని పిల్లర్ల దశలోనే ఆగిపోయాయి.బిల్లులు రాక కాంట్రాక్టర్ లు చేతులెత్తేశారు.పేదోడి ఆశ ఇంతలోనే అవిరైపోయింది. డబల్ బెడ్ రూమ్ఇల్లు కల కలగానే మిగిలిపోయింది.

తిరుమలాయపాలెంలోని, రఘునాధపాలెం, కాకరవాయి, సోలిపురం గ్రామాల పేదల కన్నీటి గోడు ఇది.ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందడం లేదు పేదలకు సొంతింటి కళను నెరవేర్చడానికి తెచ్చిన పథకం నిరుగారుతుంది. అశగా ఎదురు చూసిన పేదమధ్యతరగతి వారికి నిరాశే మిగిలింది. రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయి.ఏళ్ళు గడుస్తున్నా పనుల్లోమాత్రం పురోగతి లేదు. తిరుమలాయపాలెం మండలానికి నాలుగువందలఇళ్లను మంజూరు చేసింది తెలంగాణప్రభుత్వం,కాకరవాయి, రఘునాధపాలెం, సోలిపురం గ్రామాలలో సుమారు 50 రెండు పడకల ఇళ్లను నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు. అందుకు అనుగుణంగా ఆ గ్రామాలకు శివారులో భూమిని సేకరించారు.సగానికిపైగా ఇళ్ళు పిల్లర్ల దశలోనే ఉన్నాయి.ఈ ఇళ్ల నిర్మాణ పనులు సైతం నాసిరకంగా జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇసుక, రాడ్లు, సిమెంట్ కొరతతో నిర్మాణాలకు నాసిరకం వస్తువులు వాడటంతో ఎక్కువ కాలం ఈరెండు పడకల ఇళ్ళు నిలువయని స్థానికులు అంటున్నారు. రెండు పడకల ఇళ్ళు నిర్మించడానికి గ్రామానికి సుమారు ఒక్కో గ్రామానికి 15కి పైగా ఇళ్ళను కేటాయించారు. స్థలం సేకరించి నిర్మాణాలు ప్రారంభించిన గ్రామాలలో సమయానికి బిల్లులు రాలేదని గుత్తేదార్లు చేతులెత్తేశారు.నాయకులు అధికారుల నిర్లక్ష్యంతోనే పనులు ముందుకు సాగడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.సరైన భూసేకరణ చేయకపోవడంతో గ్రామాలకు దూరంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం, అవి నిర్మాణదశలోనే ఆగిపోవడంతో మందుబాబులకు పేకాటరాయుళ్లకు అడ్డాలుగా మారుతున్నాయి. ఇకనైనా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చొరవ తీసుకొని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. పూరి గుడిసెల్లో.. పేద ప్రజల బతుకులు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడ్డ పేదోడి పరిస్థితి మాత్రం మారడం లేదు రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు ఏళ్లుగా శిథిలమౌతున్న గుడిసెల్లోనే కాలం వెల్లదీస్తున్నారు ఎప్పుడు కులుతాయో తెలియదు. వాన వస్తే నీరు దారలై పారుతుంది. గట్టిగా గాలి వస్తే పై కప్పు ఉంటుందో ఉడిపోతుందో తెలియదు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడపాల్సిన పరిస్థితి.

**డబుల్ బెడ్ రూమ్ ల సమస్య.. ఎన్నికలపై ప్రభావం చూపుతోందా.**

మరో ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయి. అందువల్ల కాకరవాయి, రఘునాధపాలెం, సోలిపురం ఈ డబుల్ బెడ్ రూమ్ల సమస్య పాలేరు నియోజవర్గంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.తిరుమలాయపాలెం మండలంలో మేజర్ గ్రామపంచాయతీ కాకరవాయి గ్రామం కాబట్టి ఎన్నికలలో ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ల సమస్య ఎన్నికలపై ప్రభావం చూపుతోందని ఆ గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.ప్రస్తుతం ఎన్నికల్లో ప్రధానఅస్త్రంగా భారత రాష్ట్ర సమితిని ప్రజల్లో నిలదీసేందుకు ప్రతిపక్షాలు సైతం డబుల్బెడ్రూమ్ ఇళ్ల పంపిణీపైనే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సన్నద్ధమవుతున్నాయని చెబుతున్నారు.

**పాలేరు టికెట్ పై అనుమానంతో..డబుల్ బెడ్రూంలు పూర్తి చేయడం లేదు : కాకరవాయి గ్రామస్తుడు ఇందూరి మహేష్.**

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ తో కమ్యూనిస్టులు పొత్తు పెట్టుకోవడంతో పోత్తులో భాగంగా పాలేరు నియోజకవర్గం టికెట్ బీఆర్ఎస్ కి వస్తుందో రాదో అనే అనుమానం ఉండడంవల్ల ఈ డబుల్ బెడ్ రూమ్ ల సమస్యపై అధికార పార్టీ నాయకులు స్పందించడం లేదు.